


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 01, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


## ఆలయంలో విశేష పూజలు

### యాదగిరిగుట్టలో భక్తజన సందోహం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిట లాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్య నారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. అదేవిధంగా ఈవో వెంకట్రావుకొండ పై భక్తుల సౌకర్యార్ధము దృష్ట్యా, ఆలయ మాడవీధి చెంత లడ్డు ప్రసాదం ఏర్పాటు చేపట్టినారు.

## స్థానిక సమరానికి సర్వం సిద్ధం...




- మొదట ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకే ఎన్నికలు
- రెండో వారంలోని నోటిఫికేషన్...!
- ప్రత్యేక జీవోతో ఎన్నికలకు సర్కార్ సిద్ధం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశం
- అసెంబ్లీలో బిల్లుల ఆమోదం.... త్వరలోనే జీవో జారీ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం అవుతుంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటులను వేగవంతం చేసింది. సెప్టెంబర్ రెండో వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. నల్గొండ ఉమ్మడి జిల్లాలో 718 ఎంపీటీసీలు, 71 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించి అనంతరం పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. ఇందుకు సంబంధించిన రెండు కీలక బిల్లులను అసెంబ్లీలో ఆమోదించిన తర్వాత మంగళవారం నాటికి జీవో జారీ చేయడం ఉంది. ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తే, బీసీ స్థానాల కేటాయింపునకు తమకు వారం రోజుల సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రభుత్వానికి తెలియజేస్తున్నట్టు తెలిసింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసింది. మరోవైపు ఎన్నికల సంఘం కూడా తన పనిని ముమ్మరం చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 7 18 ఎంపీటీసీ స్థానాలు, 71 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో 346 ఎంపీటీసీ, 31 జడ్పిటిసిలు, సూర్యాపేట జిల్లాలో 25 ఎంపీటీసీ, 23 జెడ్పిటిసి, యాదాద్రి భువనగిరి జిల్లాలో 117 ఎంపీటీసీ స్థానాలు, 17 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 10 నాటికి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారు. దీని ప్రకారం సెప్టెంబర్ 6న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శించి, 8న రాజకీయ పార్టీలతో సమావేశమై అభ్యంతరాలను స్వీకరి స్తారు. అనంతరం అన్ని పరిశీలనల తర్వాత 10న తుది జాబితాను ప్రకటిస్తారు. అయితే రిజర్వేషన్లు అక్క రారు, ఎన్నికల నిర్వహణ విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది. గత రెండేళ్లుగా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శుల పాలనపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే నేడు రేపు అంటూ స్థానిక సంస్థల ఎన్నికలపై కళ్ళలో ఒత్తులు పెట్టుకొని చూసిన ఆశవాహులకు సర్కార్ తీపిక గురించి చెప్పింది. క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సెప్టెంబర్ మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్కు లేఖ రాసిన విషయం తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో 50% రిజర్వేషన్లకు సంబంధించి కాకుండా కొత్త జీవోతో రేవంత్ సర్కార్ ఎన్నికల నగారా మోగించింది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తుది మెరుగులు దిద్దుకుంటున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ లో ఎన్నికలకు ముందడుగు పడడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈసారి ఉమ్మడి నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండనుంది.

## ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ కార్డు



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నిరుద్యోగ యువత ఉపాధి కార్యాలయాల్లో నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పన లేకపోవడంతో వెనకాడుతున్నారు ఫలితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ తగ్గుతోంది.ఇలాంటి పరిస్థితులు చక్కదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కార్యాలయానికి వెళ్లకుండనే ఇంటర్నెట్‌లో నమోదు చేసుకునే విధానం అమలు చేస్తున్నారు. దీంతో ఇంటి వద్ద ఉంటూ కార్డు పొందుతున్నారు. రెన్యువల్ గడువులోనూ మార్పులు చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు, ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఒకసారి నమోదు చేసుకుంటే అభ్యర్థికి 54 ఏళ్లు వచ్చే వరకు గడువు ఉంటుంది. అభ్యర్థులు 61 వయస్సు నిండితే కార్డు కాలం చెల్లనుంది.

**ఆన్‌లైన్‌లో నమోదు**

నిరక్షరాస్యులతోపాటు ఉన్నత విద్యావంతులు కార్డు పొందవచ్చు. www.employment.telangana.gov.in అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.యూజర్ ఐడీ, పాస్‌వర్డు వస్తుంది.అన్ని వివరాలు నమోదు చేయాలి. అభ్యర్థులు కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా పొందవచ్చు.

**కారణాలు ఇవీ..**

ఒకప్పుడు సర్కారు కొలువు రావాలంటే కచ్చితంగా ఉపాధి కార్యాలయంలో నమోదు తప్పనిసరి ఉండేది. జిల్లా స్థాయి పోస్టులను అభ్యర్థుల విద్యార్హత, ఎంప్లాయిమెంట్ సీనియార్టీ ప్రాతిపదికన ఎంపిక ఉండేది. 1993 తర్వాత కొంత ప్రాధాన్యం తగ్గించడంతో ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకునేందుకు వెనకాడుతున్నారు.

**అవగాహన కల్పిస్తున్నాం...**

జిల్లా ఉపాధి కల్పన అధికారి, పద్మ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్నాం. నిరుద్యోగ యువత తప్పకుండా నమోదు చేసుకోవచ్చు. ఒకసారి నమోదు చేసుకుంటే శాశ్వతంగా ఉంటుంది. ప్రైవేటురంగాల్లో ఉద్యోగాల కోసం జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని ఉపాధికల్పనాధికారి పద్మ తెలిపారు.

## స్థానిక సమస్యల పై 1, 2 తేదీలలో ధర్నాలు

### ఈనెల 10 నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : స్థానిక సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1, 2వ తేదీలో ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ప్రధానంగా సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో పట్టణాలలో అధ్యయన యాత్రలు నిర్వహించామని

మిగతా 3లో

# సృజనాత్మకత వెలికి తీసేందుకు దివీస్ చేయుత

## –56 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 99.50 లక్షలు విలువైన విజ్ఞాన శాస్త్ర పరికరాలు పంపిణీ





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని వారు శాస్త్ర వేత్తలుగా అభివృద్ధి చెందేందుకు చేయుత నివ్వలని చౌటుప్పల్ పురపాలక పరిధి లింగోజిగూడెంలోని దివీస్ లెబరేటరీ యాజమాన్యం తన వంతు కృషి చేస్తుంది. ఉపాధ్యాయులు భోదించే పాఠాలను వినడమే కాకుండా తరగతి గదిలో విద్యార్థులే స్వయంగా ప్రయోగాలు చేసి నేర్చుకునేందుకు వారు మేథస్సు కు పదును పెట్టుకోని నూతన విషయాలను కనుగొనేల తీర్చి దిద్దేందుకు దివీస్ పరిశ్రమ పరిసరాలల్లోని చౌటుప్పల్, నారయణపురం, చిట్యాల, వలిగోండ మండలల్లోని 56 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 99.50 లక్షలు విలువైన విజ్ఞాన శాస్త్ర పరికరాలు పంపిణీ పరికరాలు దివీస్ యాజమాన్యం అందజేసింది. చాలా గ్రామలల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు ఉన్నా కూడా తగిన పరికరాలు రసాయనాలు లేకపోవడంతో విద్యార్థులు ప్రయోగాత్మకంగా అభ్యసించేందుకు అవకాశం లేదని గుర్తించి సహయం అందించారు. విజ్ఞాన శాస్త్రం ప్రయోగాలు నిర్వహించేందుకు దివీస్ యాజమాన్యం అందించిన పరికరాలు రసాయనాలు ఉపయోగించి ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రయోగశాలల్లో విద్యార్థులు నిత్యం ప్రయోగాత్మకంగా విజ్ఞాన శాస్త్ర పాఠలను అభ్యసిస్తున్నారు. ఆలోచనలతో ముందడుగు వేస్తున్నారు.

***"ఇన్ స్పైర్ మనక్"***

విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ద్వారా అమలు చేస్తున్న "ఇన్ స్పైర్ మనక్" పథకంలొ దివీస్ లెబరేటరీ ద్వారా విజ్ఞాన శాస్త్ర లేబరేటరీ పరికరాలను పొందిన పాఠ శాలల విద్యార్థులు ఉత్సహంగా పాల్గోంటున్నారు. ఈ విద్యార్థులు వినూత్న అవిష్కరణలు చేసేందుకు తమ సృజనాత్మకతను ఇన్ స్పైర్‌లొ ప్రదర్శించేందుకు ఈ పరికరాలు ఉపయోగపడుతున్నాయి.

***జిల్లా స్థాయి ఇన్ స్పైర్ అవార్డులు***

దివీస్ లెబరేటరీస్ ద్వారా విజ్ఞాన శాస్త్ర ప్రయోగ పరికరాలు పోందిన పాఠశాలలకు చెందిన 7 విద్యార్థులు జిల్లా స్థాయి ఇన్ స్పైర్ అవార్డు లు సాధించారు.

అవార్డులు పొందిన విద్యార్థులు(2024–2025)

చౌటుప్పల్ గురుకులం ఎం సుహాసిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి మాధురి,

***వలిగోండ మోడల్ స్కూల్ విద్యార్థిని పి భావన***

తుర్కపల్లి యుపిఎస్ విద్యార్థిని పావని, .చిట్యాల మండల నేరడ విద్యార్థి ఎ తరుణ్ గుండ్రాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంపత్ కుమార్ , అజయ్ ఈ అవార్డుల సాధనకు దివీస్ సరఫరా చేసిన లెబరేగటరీ పరికరాలు ఉపయోగపడ్డాయని విద్యార్థులు సైన్స్ టీచర్లు హర్షం ప్రకటిస్తున్నారు.

శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

–పి సుధాకర్ జనరల్ మేనేజర్

దివీస్ లేబరేటరీ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులోను ప్రతిభ ఉంటుంది. వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేలా ప్రోత్సహించేందుకు దివీస్ లెబరేటరీ యాజమాన్యం మండలాల వారిగా చౌటుప్పల్ లో 22, చిట్యాలలో 10, వలిగొండలో 15 సంవత్సరాలు నారయణపురంలో 9 ప్రభుత్వ పాఠశాలలకు కోటి విలువైన ప్రయోగ పరికరాలను సరఫరా చేసింది. ఆ పాఠ శాలల్లోని 10240 మంది విద్యార్థులకు ఈ పరికరాలు ఉపయోగపడుతున్నందుకు హర్షం వ్యక్తం అవుతున్నది. విద్యా అభివృద్ధికి దివీస్ యాజమాన్యం వివిధ రకాలుగా సహకారం అందిస్తున్నది.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



చిట్యాల, మేజర్‌న్యూస్ : దేశానికి గొప్ప ప్రధానిని అందించిన మోడీ తల్లి అయినా హీరాబెన్‌ని అవమానించిన రాహుల్ గాంధీని చూసి భారతీయ మహిళ లోకం చిదరించుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పుడు రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ మహిళలపై మీకున్న గౌరవం ఇదా అని భారతీయ సమాజం ప్రశ్నిస్తుందని,వెంటనే ప్రధాని మోదీకి, ఈ దేశ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు మండల ప్రభరి నూకల వెంకటనారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్య దర్శులు, మండల వెంకన్న, విద్యాసాగర్ రెడ్డి, బిజెపి చిట్యాల మండలం అధ్యక్షులు పీక వెంకన్న, లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ, చంద్రశేఖర్ రెడ్డి, మండలాధ్యక్షులు, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు మైల పరమేష్ సోమగోని నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.

***చండూర్ :*** భారత ప్రధాని నరేంద్ర మోదీ జీ మాతృమూర్తి పై అసభ్యకరమైన



పదజాలంతో అవమానకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాప ణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్ లో ధర్నా చేసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఇటీవల బీహార్ లో కాంగ్రెస్ చేపట్టిన ర్యాలీ లో జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పేపర్ లో రాయలేని అసభ్య పదజాలంతో మోదీ జీ తల్లి ని దూషించి, తిరిగి కనీసం ఆ మాటలను ఖండించకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, బోడ ఆంజనేయులు, పేర్ల గణేష్, ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, తడకమళ్ళ శ్రీధర్, యువమోర్చ నాయకులు దోటి శివ, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి, కారింగు విజయ్, కోశాధికారి మంచుకొండ సాగర్, జిట్టగోని రాము, దోటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై 1, 2 తేదీలలో ధర్నాలు

(మొదటిపేజీ తరువాయి)

యాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో జరిగే ధర్నాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. పీడిత ప్రజల కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి బిజెపి రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాడు జరిగిన పోరాటం వాస్తవాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనాడు పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను కుటుంబ సభ్యులను సానుభూతిపరులను గుర్తించి వారిని సన్మానించనున్నట్లు చెప్పారు. ఆ పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రెవిడాల పరశు రాములు, అయూబ్, నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, కరిమున్నిసా, దయానంద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, రమణ రెడ్డి, లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః సిఐటియూ అనుబంధ భవ న నిర్మాణ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా గుంజ రవీందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అధ్యక్షతన పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పారేపల్లి శేఖర్‌రావు,ముఖ్య సలహాదారులుగా షేక్ చిన్న,ఖాజావలీ, నకిరేకంటి కోటేశ్వరరావు,ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్, తుండు అజయ్‌కుమార్,సహాయకార్యదర్శులుగా షేక్ సైదా, పఠాన్ కరీముల్లా,గుంజ భిక్షం, సహాయ కోశాధి కారిగా నీలా రామ్మూర్తి, ఆర్గనైజర్‌గా బొమ్మ మట్టయ్య, సహాయ ఆర్గనైజర్‌గా చింతల ఈశ్వరయ్య, కమిటీ సభ్యులుగా పటాన్ నాగుల్‌మీరా, ఇంజమూరి వెంకన్న, సట్టు నాగరాజు,షేక్ రహీమ్‌తుల్లా, షేక్ జానీ, మక్కల నాగమ్మ, జంపాల శ్రీనివాస్,నన్నెపంగ నరేష్, వేముల శివ, కుర్రి శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికులందరూ భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికుల పెండింగ్ క్లైమ్‌లను తక్షణమే పరిష్కరించాలన్నారు. 55 సంవత్సరాలు భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ కంపెనీల ద్వారా సంక్షేమ పథకాలను అందించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృ1షి చేస్తాననన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగండ్ల నగష్, కార్మికులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 24వ వార్డుకు చెందిన పందిపోటు విజయ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా అదే విధంగా ఆమె భర్త కూడా మృతి చెందడంతో తల్లిదండ్రులు కోల్పోయిన బాధిత కుటుంబానికి ఆదివారం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తండు సాయిరాంగౌడ్ బియ్యం అందచేశారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు దివ్య,దుర్గా భవాని,పందిపోటు గోపయ్య,చల్లా రమేష్,పందిపోటు రవి,చింతల వెంకయ్య,పందిపోటు లక్ష్మణ్,చల్లా శివ,పందిపోటు రవిశంకర్, చింతల కిరణ్, పందిపోటు గురవయ్య, చల్లా చినరామకృష్ణ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ సమయంలో

# జైలు జీవితం గడిపిన వారికి పెన్షన్ మంజూరు చేయాలి

అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి పోరాడుతూ 2011లో తెలంగాణ పోరాటంలో భాగంగా ఉమ్మడి మోత్కూరు మండలవ అజీంపేట గ్రామం నుండి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న ఏడుగురిని అక్రమంగా అరెస్టు చేసి నల్గొండ జైల్లో పెట్టడం జరిగిందని బొమ్మగాని సైదులు గౌడ్ అన్నారు. మా కుటుంబాలు అన్యాయానికి గురయ్యాయి. మరింత నిరుపేదలుగా మార్చాయి. మేము జైలుకు పోయినందుకు గాను సమాజం మమ్ములను నేరస్తులుగా గుర్తించదన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులుగా గుర్తించకపోవడంతో పాటు కాలం గడుపుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములను తెల ంగాణ ఉద్యమకారులుగా గుర్తించి మాకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. స్వాతంత్ర సమరయోధులకు ఏ విధంగానైతే పెన్షన్ కల్పించారో అదేవిధంగా తెలంగాణ కోసం పోరాడి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులుగా మమ్ములను గుర్తించి మాకు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కోరుతున్నామని అన్నారు. జైలు జీవితం గడిపిన వారిలో బైలిక వెంకన్న, బట్ట భిక్షం, పోగుల కనకయ్య, నిమ్మల లింగయ్య పాల్గొన్నారు.

సూర్య



# వినాయకునికి ప్రత్యేక పూజలు

## మండపంల వద్ద అన్నదానాలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రాయల్ కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు భార్గవి దంపతులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిమాన్వితమైన వినాయక విగ్రహం వద్ద గొప్ప భక్తి భావంతో ఈ ప్రాంతంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజా కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమమంలో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, బొడ్డు శ్రీను, పాకాల దినేష్, మర్రి రమేష్ రూపని ఎల్లయ్య,మేడబోయిన శ్రీను, బోయ లక్ష్మయ్య, మందుగుల కుమార్, మర్రి యాదయ్య, జనపాల కుమార్, పల్లపు రామకృష్ణ, పల్లపు వెంకటేష్, పల్లపు శివ, రాకేష్ పల్లపు సాయి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులోని గణేష్‌నగర్‌లో



గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద శనివారం రాత్రి భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు కుంకుమార్చన పూజల్లో పాల్గొనగా అర్చకులు నరసింహాచార్యులు మహిళలచే సాంప్రదాయ రీతిలో శాస్త్రోక్తంగా కుంకుమ పూజ జరిపించారు. అనంతరం వినాయక స్వామివారికి ప్రత్యే పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందచేశారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** మున్సిపాలిటి పరిధిలోని ఎస్ఆర్‌కె రెసిడెన్సీకాలనీ వాసుల ఆధ్వర్యంలో



ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భహోగంగా ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు ఇరువంటి శ్రీపాదశర్మ, సంతోష్‌శర్మలు శాస్త్రోక్తంగా సాంప్రదాయ రీతిలో మహిళలచే కుంకుమ పూజ చేయించారు. అమ్మవారికి కుంకుమను సమర్పించడం ద్వారా ఆమె ప్రసన్నరాలవుతుందని కోరిన వరాలను ప్రసాదిస్తుందని, శుభం, సౌభాగ్యం సిద్ధిస్తుందని భక్తులు అత్యంత విశ్వాసంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌కె రెసిడెన్సీ అధ్యక్షులు బోనగిరి అంజయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు చిత్తలూరు సత్యనారాయణలు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లయన్స్ యూత్ అసోషియేషన్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక మండపం దగ్గర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చిర్రగూడూర్ గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటికంటి




రమేష్, ఖమ్మంపాటి ఉపేందర్, చిత్తలూరు లింగయ్య, మందుల సోమయ్య, చౌగాని యాదగిరి, సోం సాయిలు, కృష్ణ, రాము, రాజశేఖర్, అనిల్, శేఖర్, నరసింహ, రఘువర్ధన్, సోం శేఖర్, సూర్యవంశీ, చింటూ శ్రీకాంత్, సూర్య ప్రసన్న, శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డులో గణేష్ ఉత్సవ



కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి నాలుగు రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించి ఐదవరోజు ట్రాక్టర్ మీద పట్టణ ప్రధాన రహదారుల మీదుగా కోలాటాలతో, డప్పులతో జై బోలో గణేషా పాటలతో ఊరేగింపు నిర్వహించి మట్టపల్లి కృష్ణానదిలో వినాయకుడి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



**నిడమనూరు :** నిడమనూరు మండల కేంద్రంలోని రామ్ నగర్ గణేష్ మండపం దగ్గర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో రామ్ నగర్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వినాయకుని మండపం వద్ద ముగ్గుల పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం రాంనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొని ఉత్తమ ముగ్గులు వేసిన ముగ్గురు మహిళలకు వినాయకుడి నిమజ్జనం నిర్వహించనున్న రోజు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి సైదులు, అన్నేబోయిన లక్ష్మణ్, కొత్తపల్లి యాదగిరి, ఎడ్ల నరేష్, తెలకపల్లి అంజి, అన్నేబోయిన వెంకన్న, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలం కేంద్రంలోని జంగాల కాలనీ గణేష్ యూత్



ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేశారు. గాలి కొండలు గౌడ్, పాల్గొనిఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గాలి కొండలు గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు బొజ్జ గణపయ్యకు ప్రార్థన, గణపతి సంకల్పం కలశపూజ, వినయ అష్టోత్తర శత నామవళి మంత్రాలు చదువుతూ వినాయక వ్రత కథను వివరించారు. వినాయక స్వామి వారికి తీర్థ నైవేద్య ప్రసాదాలు సమర్పించారు ఈ సందర్భంగా గాలి కొండలు గౌడ్ , మాట్లాడుతూ విగ్నేశ్వరుని విఘ్నాలు తొలగి మమ్ములను చల్లగా దీవించాలని కోరుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని పాడి పంటలు బాగా పండాలని స్వామివారి అనుగ్రహం గుర్రంపోడ్ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు,ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలేపల్లి మల్లేష్ వోడ్డగొని మల్లేష్ గౌడ్, సంతోష్ మదు మణి, నరేష్, సాయి, లోకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలో రవీంద్రనగర్ కాలనీలో వైదేహి టౌన్ షిప్‌లో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పూజ నిర్వహించారు. అనంతరం సదరు టౌన్ షిప్ కమిటీ వారు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భాస్కర్ రావు పాల్గొన్నారు.భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, వింజం శ్రీధర్, శ్రీనివాస్, జిన్నె శ్రీనివాస్ రెడ్డి, వింజం రాజేంద్రప్రసాద్, టౌన్షిప్ గణేష్ నవరాత్రుల కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



**మిర్యాలగూడ టౌన్ :** వినాయకుని ఆశీస్సులు, దీవెనలు అందరి పై ఉండాలని,



భక్తిశ్రద్ధలతో గణనాధుని ఐదు రోజులుగా పూజిస్తూన్న కాలనీవాసులపై భగవంతుని ఆశీస్సులు ఉంటాయని నల్గొండ జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం దంపతులు అన్నారు. పట్టణంలోని సంతోష్ నగర్ వినాయక చవితి ఉత్సవంలో భాగంగా ఆదివారం 39వ వార్డులో నల్గొండ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం, అశోక్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చాంద్ సుల్తానా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, వినాయకుని ఆశీస్సులు కాలనీవాసులు, పట్టణ ప్రజలపై ఉండాలని వారు అన్నారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని, ఈ సమస్య వచ్చిన తమరు తెలియజేసే వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని వారు అన్నారు. అనంతరం సలీం దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గార్ల పాటి వెంకటేశ్వర్లు, అలుగుబెల్లి మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జయ, భారతి ధనమ్మ, వార్డ్ ప్రజలు భక్తులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలో వాడవాడలో



ఏర్పాటు చేసిన పలు మండపాల వద్ద ఆదివారం పెద్ద ఎత్తున అన్నదానాలు నిర్వహించారు. 35వ వార్డులో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ సర్పంచ్ పారా సీతయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొని ప్రారంభించారు. శ్రీమన్నారాయణ కార్యాలయంలో పొట్లూరు ఈశ్వరరావు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిర్వహించిన అన్నదానాన్ని పొట్లూరు ఈశ్వర గారు మరియు కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఉత్తమ్ పద్మావతి నగర్ లో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి బాల్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం చాకలిషేరిపెల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయము గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాచర్ల. నాగమణి శ్రీశైలం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ఉన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణ కేంద్రంలోని శివాజీనగర్‌లో గణేష్ ఉత్సవాలలో భాగంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్-సరోజ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అంబేద్కర్ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాలలో భాగంగా శనివారం ఈ అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కులాలు, మతాలకతీతంగా పేద, మధ్యతరగతి ప్రజలు అనే తేడా లేకుండా గత ముప్పై సంవత్సరాల నుండి తమ ఆధ్వర్యంలో చేపట్టిన గణేష్ ఉత్సవాలు నేటికీ కొనసాగిస్తున్న నిర్వాహకులకు, కాలనీ వాసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో మూడు వందల మందికి పైగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం సంతోషదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల, యువజన సంఘం నాయకులు జిట్ట స్వామి, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, పాల సైదులు, రమేష్, జిట్ట సైదులు, నరేష్, బొలుగూరి నీలమ్మ, రమాదేవి, ఇందిరా, కె.బిక్షం, కవిత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం

# జిల్లా అధ్యక్షుడిగా జిట్టగోని వెంకటేశం



మునుగోడు, మేజర్ న్యూస్ : ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం పర్యావరణ ఉద్యమ సంస్థ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన జిట్టగోని వెంకటేశంను నియమిస్తూ ఇండియన్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ సలహాతో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట నరసింహాచారి ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ సమాజ అభివృద్ధి కోసం, సామాజిక సేవలను చేసే విధంగా కొనసాగాలని ఆయన సూచన చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన జిట్టగోని వెంకటేశం మాట్లాడుతూ ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరంను మరింత బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట ఐతరాజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ మరమ్మతులు చేయించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలి

### గడ్డం వెంకటేష్, కవిడే సురేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న శిథిలావస్థకు చేరిన బస్టాండుకు మరమ్మత్తులు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని' తద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తీర్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్ కవిడే సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ను సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రజల ప్రయాణానికి ఉపయోగపడే బస్టాండ్ మాత్రం గత 30 సంవత్సరాల నుండి అలాగే ఉందని నేడు శిథిలావస్థకు చేరి ఉపయోగంలో లేకుండా బస్సుల రాకపోకలు నిలిచిపోయాయని దీనిపై స్థానిక శాసనసభ్యులు, ఆర్టీసీ అధికారులు కనీసం దృష్టి లేకుండా మొండి వైఖరితో ఉన్నారని వారన్నారు. భువనగిరి నుండి నల్లగొండకు వేల సంఖ్యలో వాహనాలు బస్సులు వెళుతున్న క్రమంలో రోడ్డుపై బస్సులు నిలపడం వల్ల గంటలకొద్దీ ట్రాఫిక్ అయ్యి ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఉదయం సాయంత్రం సమయంలో విద్యార్థులు మండల నలుమూలల నుండి వచ్చే ప్రజానికం రోడ్లపై తిరుగుతుంటారు రోడ్డుపై బస్సు నిలపడం వల్ల వాహనాలు ముందుకు వెళ్లలేక అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని వారు గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పాలించే పాలకులు మారుతున్న వలిగొండ బస్టాండ్ మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆర్టీసీ అధికారులు బస్టాండ్ పై ప్రైవేటు టవర్ ని ఏర్పాటు చేసి దాని ద్వారా ఆదాయం పొందుతున్నారు తప్ప బస్టాండ్ కు మరమ్మత్తులు చేయాలనే సోయి లేదని వారు గుర్తు చేశారు. వెంటనే బస్టాండును మరమత్తులు చేసి బస్టాండ్ లోకి బస్సులు వచ్చేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి,నాయకులు అనగంటి గణేష్,తుర్కపల్లి సాయి, మైసోళ్ల నరేందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల రక్షణకై దీక్ష



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం సర్వే నెంబర్ 201,201/ఎ1/1, 201ఎ/1/2 లలో 102 ఎకరాల దేవాలయ భూమి కలదు ఈ యొక్క భూమిని పరిరక్షించాలని గత కొన్ని నెలలుగా రెవిన్యూ, దేవాదాయ అధికారులకు జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు విన్నవించిన జాతీయ రహదారికి ఆనుకొని రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ పరిధిలోని ఏర్పాటు చేయనున్న కాలుష్య పరిశ్రమ మరియు వెంచర్ నిర్మాణానికి అవసరమైన తారు రోడ్డు మార్గాన్ని 100 ఫీట్ల వెడల్పుతో దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు పనులు చేపట్టడం జరుగుతుంది. ఇట్టి పనులను తక్షణమే నిలుపుదల చేసి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ యొక్క భూమికి నాలుగు వైపులా హద్దులు నిర్ణయించి కంచెను ఏర్పాటు చేయాలని కోట్లాది రూపాయల విలువ చేసే భూముల పరిరక్షించాలని పలు డిమాండ్ల తో త్వరలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు దీక్షను చేయనున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు వర్తక వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎల్ఎన్.గార్డెన్‌లో ఆదివారం మోత్కూర్ వర్తక వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా సోమ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల విన్ని శ్రీను గౌడ్, కోశాధికారిగా గౌరు సత్యనారాయణ,సహాయ కోశాధికారిగా లింగాల జైపాల్ రెడ్డి, పిఆర్ఓగా గుర్రం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అల్లాడి సోమేశ్వర్, కొల్లోజు శివకుమార్, సోమ సంతోష్ కుమార్, పాశం రవీందర్ రెడ్డి, అవిశెట్టి ముత్యం, సహాయ కార్యదర్శులుగా గూడూరు సత్యనారాయణ రెడ్డి, సోమ సందీప్, బాదం శ్రీధర్, బద్దం నాగార్జున రెడ్డి, మాశెట్టి వెంకన్న, కొమ్ము సైదులు, చీమల వీరస్వామి, జెల్ల సంపత్ కుమార్, గౌరవ సలహాదారులుగా గౌరు శ్రీనివాస్, తీపిరెడ్డి సోమిరెడ్డి, బుక్క విశ్వనాథం, ఇరుకుల వెంకన్న, పులిసాని పిచ్చిరెడ్డి అక్కెనపల్లి వెంకటేశ్వర్లు గౌరు చంద్రశేఖర్, ఎం భిక్షపతితో పాటు 30 మంది సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. మోత్కూర్ పట్టణం లోని వివిధ రకాల వర్తక, వ్యాపార సముదాయాల నుంచి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గమునకు పలువురు అభినందనలు తెలిపారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీ ఆమోదం పట్ల హర్షం

### బిసి జేఏసీ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పరుస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడం పట్ల బిసి జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం స్థానిక బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో బీసీల రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మకమైనదని చెప్పారు. దేశ, రాష్ట్ర జనాభాలో 60శాతం వున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పర్చే విషయంలో ఇప్పటి వరకు నాన్చుడు ధోరణితో వ్యవరించారని చెప్పారు.అసెంబ్లీ తీర్మానం చేసిన



బిల్లును వెంటనే గవర్నర్ ఆమోదించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని కోరారు.ఒకవేళ గవర్నర్ బీసీల 42శాతం బిల్లును ఆమోదించకపోతే తెలంగాణా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ 42 అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఈశ్వరాచారి, పెరిక వెంకటేశ్వర్లు, దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

# నర్సాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కావట్టి నరేష్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించి నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా కావటి నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కూరెళ్ళ దేవేందర్, ప్రధాన కార్యదర్శి పీసరి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్, పీసరి శ్రీనివాస్ రెడ్డి, నరహరి, మాజీ సర్పంచ్ కావటి మచ్చ గిరి, జక్కుల వెంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఆర్టీసీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేత



చండూరు, మేజర్‌న్యూస్ : చండూరు బస్టాండ్ నుండి ఉదయం 6 గంటల 45 నిమిషాలకు నల్లగొండకు, అదేవిధంగా సాయంత్రం 6:10 నల్లగొండ నుండి చండూరుకి ప్రత్యేకంగా బస్సులు నడపగలరని నల్గొండ ఆర్టీసీ డిపో మేనేజర్ కు చండూరు మున్సిపల్ మండల ప్రయాణికులు, విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఆర్టీసీ మేనేజర్ మీరు కోరినట్లే బస్సులు నడిచే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించడంతో విద్యార్థులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా వారు ఆర్టీసీ మేనేజర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా రిటైర్డ్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘానికి ఉపాధ్యక్షులుగా శంకర్‌గౌడ్

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా రిటైర్డ్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘానికి ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన నారగోని శంకర్‌గౌడ్‌ను రెండవసారి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన శంకర్‌గౌడ్‌ను పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

సూర్య
01-09-2025 సోమవారం

# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు నుండి పిట్టంపల్లి మీదుగా చిన్న కాపర్తి గ్రామానికి వెళ్ళే రోడ్డు గుంటలు పడి, ప్రయాణీకులకు అసౌకర్యంగా ఉన్నందున వెంటనే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహాలు డిమాండ్ చేశారు. సిపియం ప్రజా సమస్యల పై పోరు బాటలో భాగంగా ఆదివారం వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాలలో పర్యటించి, సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామాల ఇండ్ల మీది నుండి 11కే,వి, కరెంటు వైర్లు పోయి, ప్రమాదకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిమినేడు 65 జాతీయ రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగు నీరు నిల్వ ఉండి, దుర్వాసనతో చిరు వ్యాపారులు, ప్రయాణీకులకు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయనీ విమర్శించారు. వివిధ రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ న చిట్యాల తహాశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం జరిపే ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెట్టు పరమేష్, పంది నరేష్, నాయకులు మెట్టు చంద్రయ్య, మల్లేష్,బాతరాజు నర్సింహా, జక్కలి సతీష్, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి,లింగస్వామి, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు

# 4 వేలు, 6 వేలు పింఛన్లు ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



కోదాడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000, వికలాంగులకు 6000 ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచి ఇస్తామని అధికారంలోకి వచ్చాక రెండు సంవత్సరాలు అవుతున్న ఇవ్వకుండా మోసం చేయడాన్ని ఖండిస్తూ కోదాడ పట్టణంలో ఆదివారంఏర్పాటు చేసిన వికలాంగులు చేయుత పెన్షన్ దారుల కోదాడ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. పెన్షన్దారులందరకు పెన్షన్లను ఇవ్వలేని రేవంత్ రెడ్డి గద్దె దిగిపోవాలని హెచ్చరిస్తూ పెన్షన్లను పెంచాలని హైదరాబాద్‌లో సెప్టెంబర్ నెలలో లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలతో మహా గర్జన సభను ఏర్పాటు చేసి చేయూత పెన్షన్ దారుల శక్తిని చూపెడతామని హెచ్చరించారు. వీహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర సురేష్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాధా రాణి జన్మదిన వేడుకలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీకృష్ణ పరమాత్మ ప్రియసఖి రాధా రాణి జన్మదిన వేడుకలు మాల్ మార్కెట్లో ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూరి సునీత దేవేందర్ నాథ్ దాస్ స్వామి ఇంట్లో రాధ రాణికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ, డాక్టర్ సురేందర్, కుటుంబ సభ్యులు, బంధువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు తీర్పుతో

# మేము యాదగిరిగుట్ట పై ఉద్యోగంలో చేరాం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానంలో నూతనంగా 20మంది నాయి బ్రాహ్మణుల నియామకం చట్ట విరుద్ధం అని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయంపై స్పందించిన నాయిబ్రాహణులు... మేము చట్ట పరంగా దేవస్థానంలో పని చేయడానికి న్యాయస్థానం నుండి ఆదేశాలు తెచ్చుకుని గతంలో పని కాలేదు. ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వీరి చొరవతో మేము ఈ యాదగిరిగుట్ట దేవస్థానంలో పనిలో చేరాము. కోర్టు తీర్పు ఆదేశాను సారం 33మంది ఉండగా ఇప్పుడు మేము 20మందిమి మాత్రమే విధులలో చేరాము. మిగతా 13మంది 2లేదా 3నెలల్లో విధుల్లో చేరతారని ఆ సంఘం సభ్యులు తెలిపారు.మేము యాదగిరిగుట్ట దేవస్థానంలో పనిలో చేరటానికి ఎవరికి ఎలాంటి డబ్బులు కానీ పారితోషికం కానీ ఇవ్వలేదని అన్నారు.విలేకరులకు ఎవరో రాంగ్ ఇన్ఫార్ మోషన్ ఇచ్చారని అందుకే వారికి తెలియకుండా రాసి ఉండొచ్చని అన్నారు. ఒకవేళ మేము డబ్బులు ఇచ్చి విధుల్లో చేరితే మేము ఉద్యోగానికి రాజీనామా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల రాజు, భువనగిరి ఆంజనేయులు, కొత్తపల్లి నారాయణ, దేవ పూజ రాములు, కేలపు వెంకటేష్, కొత్తపల్లి వెంకటేష్, భువనగిరి నవీన్, పయ్యావుల శ్రీను, అన్నారపు సత్యం, పత్తేపురం రాజు, కొత్తపల్లి కరుణాకర్, శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సాయిబాబాను దర్శించుకుని

# ప్రత్యేక పూజలు చేసిన హైకోర్టు న్యాయమూర్తి నందా





చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సూరేపల్లి. నందా చింతపల్లి సాయి సన్నిధిలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తికి చింతపల్లి ఆలయ ట్రస్ట్ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాయి పూజ అనంతరం ట్రస్ట్ సభ్యులు శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. గోమాతను దర్శించుకున్నారు. అనంతరం దేవరకొండలో జరిగే పర్యటనకు బయలుదేరారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చింతపల్లి తాసిల్దార్ రమాకాంత్ శర్మ,సాయి సన్నిధి ట్రస్ట్ సభ్యులు మరియు చైర్మన్ మంచికంటి ధనుంజయ, పుల్లారెడ్డి తడకమల్ల. శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కోదాడలో ఏటిఎస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

### చట్టపరంగా లారీ యజమానులకు అన్ని విధాలుగా సహకరిస్తాం

### పదోన్నతి పై వెళుతున్న ఆర్టీవో సురేష్ రెడ్డికి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ (ఏటిఎస్) ఏర్పాటుకు కృషి చేస్తామని పలువురు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్టీవోగా పనిచేసే వరంగల్ కు డిటిసిగా పదోన్నతి పై వెళ్తున్న సురేష్ రెడ్డికి కోదాడ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కోదాడలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని ఇక్కడి ప్రజలందరి ఆదరాభిమానాలు మరిచిపోలేనివి అన్నారు. రవాణారంగం దేశానికి వెన్నుముక లాంటిదని ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వ్యాపారంలో నష్టం వచ్చిన సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో లారీ యజమానులు సొసైటీకి సర్వీస్ చేస్తున్నారని అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న లారీ యజమానులకు చట్ట పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో లారీ డ్రైవర్ల తప్పులేకున్నా శిక్ష పడుతుందని రానున్న రోజుల్లో ప్రమాదాల్లో ఎవరి తప్పు ఉంటే వారికే శిక్ష పడేవిధంగా కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీవో రవాణా శాఖ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ డిటిసి వాణి, కామారెడ్డి డిటిఓ శ్రీనివాసరెడ్డి, ఆర్టీవో రవికుమార్, సూర్యాపేట డిటివో జయప్రకాష్, రిటైర్డ్ ఎంవిఐ సుభాష్, ఎంవిఐలు జిలాని, శ్రీనివాస్, కొండయ్య, కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, సెక్రటరీ యలమందల నరసయ్య, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆవుల రామారావు, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, కోదాడ మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, విలాసకవీ నరసరాజు, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ముద్దసాని కిరణ్ రెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసీం బీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి అనంతరం శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఏర్పాటు చేసిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, మైనార్టీ నాయకులు షేక్ సైదులు, షేక్ మౌలానా, షేక్ ఖాసీం, మర్ల లక్ష్మయ్య, మొగిలిపాక సిద్దయ్య, సింగం మహేష్, జక్క శంకర్ రెడ్డి, జడిగే స్వామి పాల్గొన్నారు.

